News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :201 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 27, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్



- రోహింగ్యా, మైనార్టీ హక్కుల నివేదికపై తీవ్ర ఆగ్రహం!
- ఐక్యరాజ్యసమితి రిపోర్టులోని ఆరోపణల్ని ఖండించిన భారత విదేశాంగ శాఖ
- అది రాజకీయ ప్రేరేపిత రిపోర్ట్ అని ఆగ్రహం
- భారత్ అన్ని వర్గాల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం
- కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!

## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్



- ఈ రద్దీ రూట్లలో 11 వేల కిలోమీటర్ల మేర 'ఫోర్ ట్రాక్' లైన్లు
- కేంద్రం మాస్టర్ ప్లాన్!
- దేశంలో హై-డెన్సిటీ రైల్వే నెట్‌వర్క్‌ను 4 లైన్లుగా విస్తరణ
- ప్రణాళికను సిద్ధం చేశామన్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీ, గూడ్స్ రవాణా కు ఈ విస్తరణ కీలకమన్న మంత్రి



## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ

- మానవతాసాయం చేస్తామని హామీ
- నేపాల్‌లో మెరుపు వరదలు
- 105 మంది భారతీయులతో సహా 400 మంది మిస్సింగ్
- నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ఫోన్ చేసిన ప్రధాని మోదీ



## చినుకు జాడేది?

- రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- సీజన్‌లో సాధారణ వర్షపాతం కంటే 14 శాతం లోటు
- ఇప్పటివరకు కురవాల్సిన వాన 53.78సెం.మీ.
- కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అధిక వర్షాలు
- 16 జిల్లాల్లో సాధారణం, 15 జిల్లాల్లో లోటు వర్షాలు
- వచ్చేనెల తొలి వారం వరకు అత్తెసరు వర్షాలే
- అక్కడక్కడా తేలికపాటి వానలకు అవకాశం: వాతావరణ శాఖ

హైదరాబాద్

వర్షాభావ పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల సీజన్ మూడో వంతు ముగుస్తున్నా వర్షాలు మాత్రం ఆశాజనకంగా కురవడం లేదు. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి తక్కువ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తుగా అంచనాలు విడుదల చేసింది. ఈక్రమంలో సీజన్ మొదట్నుంచీ రాష్ట్రంలో అత్తెసరు వర్షాలే కురుస్తున్నాయి. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు 53.78 సెంటీమీటర్ల సగటు వర్షపాతం కురవా ల్సి ఉండగా ఇప్పటివరకు - మిగతా3లో

# అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ

- ఒలింపిక్స్‌లో తెలంగాణ సత్తా చాటేలా కొరియా స్పోర్ట్స్ వర్సిటీతో ఒప్పందం
- దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్ఎస్‌యూ బృందంతో చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పారిస్ ఒలింపిక్స్‌లో కేఎన్ఎస్‌యూ అథ్లెట్లు 16 మందికి పతకాలు
- ఒప్పందం గురించి ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి రేవంత రెడ్డి



హైదరాబాద్

పల్లెలు, పట్టణాల నుంచి ఒలింపిక్ పోడియం వైపు ప్రయాణానికి తెలంగాణ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ యంగ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీతో ఎంవోయూ చేసుకుంది. ఎంవోయూపై హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచంలోని అత్యున్నత క్రీడా ప్రతిభ సంస్థల్లో ఒకటైన కేఎన్ఎస్‌యూతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంవోయూ చేసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారు దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్ఎస్‌యూ బృందాన్ని కలిసి భాగస్వామ్యంపై చర్చించిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో ఎంవోయూ తెలంగాణ క్రీడా ప్రతిభకు అథ్లెటిక్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, అత్యున్నత స్థాయి విద్య విధానాలకు వారధిగా సీఎం అభివర్ణించారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా 31 పతకాలు సాధించగా అందులో - మిగతా3లో



## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!

- ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డు స్థాయిలో పతనం
- ఒక అమెరికా డాలర్‌కు 20 లక్షల రియాల్స్‌కు చేరిన విలువ
- అమెరికా ఆంక్షలు, యుద్ధం కారణంగా తీవ్రమైన సంక్షోభం
- ఆకాశాన్నంటిన ధరలతో సామాన్యుల అవస్థలు
- జీతాలకు, ఖర్చులకు పొంతన లేక ప్రజల ఇబ్బందులు

# వేటేస్తారా... వదిలేస్తారా?

- మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్‌లో ఆసక్తికర పరిణామాలు
- డిప్యూటీ సీఎం భట్టితో కొండా మురళీ భేటీ
- కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తనకేం సంబంధమన్న మురళీ
- అంతకుముందే ప్రజాభవన్‌కు వచ్చిన ఉత్తమ్, శ్రీధర్‌బాబు, రాజగోపాల్‌రెడ్డి
- ఏది పడితే అది రాస్తే మర్యాదగా ఉండదని కొన్ని మీడియాలకు రాజగోపాల్‌రెడ్డి హెచ్చరిక..
- సాయంత్రం బెంగళూరుకు వెళ్లిన భట్టి... ఖర్గేను కలిసే చాన్స్
- అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యే లోపు సురేఖ ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్



హైదరాబాద్

దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ ఊహించని మలుపులు తిరుగుతోంది. ఆమెపై వేటు వేయాల్సిం దేనంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో శంఖంలో పోయడమే తరువాయి అనుకుంటున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారిక నివాసమైన ప్రజాభవన్ వేదికగా నాటకీయ ఘటనలు జరిగాయి. యాదృచ్ఛికమో ఏమో తెలియ దు కానీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన మరుసటి రోజు బుధవారం భట్టి నివాసంలో కొండా మురళీ కనిపించారు. ఆయన వచ్చిన సమయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా అక్కడే ఉన్నారు. దీంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో కనిపించింది. కొండా - మిగతా3లో



## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

- అఖిలేష్ యాదవ్ భారీ ఎన్నికల హామీ
- త్వరలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు
- పోటాపోటీగా హామీలు గుప్పిస్తున్న బీజేపీ, ఎస్పీ
- ఉద్యోగాల్లో మహిళలను 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న అఖిలేష్

# వచ్చే నెలలో కొత్త పింఛన్లు!

- దరఖాస్తు చేసుకొనేందుకు ఆరు రోజులే గడువు
- కొత్త పింఛనుదారులకు వచ్చే నెల నుంచి ఎంపిక ప్రక్రియ
- పింఛను దరఖాస్తులకు ఈ నెలాఖరుతో ముగియనున్న గడువు
- ఇప్పటికే అర్జీలు పెట్టిన 3,00,000 మంది



హైదరాబాద్

తెలంగాణలో చేయూత పథకం కింద కొత్త పింఛనుదారుల ఎంపిక ప్రక్రియ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. పింఛను దరఖాస్తులకు గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. సెప్టెంబరు 1 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) అన్ని జిల్లాల అధికారులకు తెలియజేసింది. అర్హత కలిగిన వారందరికీ పెన్షన్ సాయం అందేలా ఎంపిక చేయాలని అధికారులు భావిస్తున్నారు. తండాలు, గూడేలు, మారుమూల గిరిజన ఎస్సీ కాలనీలు, పట్టణ ప్రాంతాల్లోని మురికివాడల్లోని దరఖాస్తుదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించింది. కొత్త పెన్షన్ కోసం ఈ నెల 9 నుంచి దరఖాస్తుల ప్రక్రియ - మిగతా3లో

# వేటేస్తారా... వదిలేస్తారా?

-మొదటిపేజీ తరువాయి

ఎపిసోడ్‌ను కోల్డ్‌స్టోరేజీలో పెట్టే దిశలో పరిణామాలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది. అయితే సురేఖ కుటుంబంతో మాట్లాడే బాధ్యతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. భట్టికి అప్పగించారని, అందులో భాగంగానే మురళీని కలిశారని అంటున్నారు.

**కలిసి వచ్చారా..?**

మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు, అసమ్మతికి మారుపేరైన రాజగోపాల్‌రెడ్డి ప్రజాభవన్‌లో ఉన్న సమయంలోనే మురళీ కూడా రావడం అత్యంత రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, గ్లోబల్ సమ్మిట్‌పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కోసం ఉత్తమ్, శ్రీధర్‌బాబు వచ్చారని, తన నియోజకవర్గ పనుల కోసం రాజగోపాల్‌రెడ్డి వచ్చారే తప్ప ముందస్తు సమాచారం ప్రకారం రాలేదని ప్రజాభవన్ వర్గాలు తెలిపాయి. కానీ, మురళీని కలిసేందుకు భట్టి సమ్మతించడం, సీఎంతో ఆయన ఎప్పటికప్పుడు మాట్లాడుతుండటం, సాయంత్రానికి హడావిడిగా బెంగళూరుకు బయలుదేరి వెళ్లడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ వ్యక్తమవుతోంది. భట్టి భుజంపై తుపాకీ పెట్టి సురేఖ కుటుంబాన్ని కాల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా లేదంటే తొందరపడద్దనే ధోరణితో సీఎం ఉన్నారా... లేదా సురేఖ వ్యవహారం మధ్యే మార్గంలో వెళ్తుందా అన్న చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. భట్టి గురువారం బెంగళూరులో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే మాత్రం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే సెపట?టంబర్ 7 నాటికే కొండా ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్ పడుతుందని సమాచారం.

**మురళీ ఏమన్నారంటే...**

మురళీ, భట్టి భేటీలో ఏం జరిగిందన్నది కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం భట్టి కొంత గట్టిగానే మాట్లాడినట్టు తెలుస్తోంది. సుస్మిత చేసిన వ్యాఖ్యలు సీఎంను కించపరిచేలా, పార్టీని నష్టపరిచేలా ఉన్నాయని చెప్పినట్లు సమాచారం. అయితే, సుస్మిత మాటలతో తనకేం సంబంధమని మురళీ చెప్పినట్టు తెలిసింది. పదేపదే వివాదాలకు కారణమవడం, జిల్లా నేతలతో సమన్వయంతో వ్యవహరించలేకపోవడం, సీఎంతో ముఖాముఖీ కలిసే పరిస్థితి కూడా లేకుండా చేసుకోవడం లాంటి అంశాలపై ఇద్దరూ చర్చించినట్టు సమాచారం. అనంతరం మురళీ మీడియాతో మాట్లాడుతూ.. తాను ఓ బిల్లు కోసం భట్టి దగ్గరకు వచ్చానని చెప్పారు. సుస్మిత వ్యాఖ్యల గురించి తాను భట్టితో మాట్లాడలేదని, ఆ వ్యాఖ్యలకు తనకు ఏం సంబంధమని ప్రశ్నించారు. 'అది నా బిడ్డకు సంబంధించింది. ఆమెకు 35 ఏళ్ల వయసు.. 15 ఏళ్ల పిల్లలున్నారు. వరల్డ్ చాంపియన్ అయిన కొడుకు ఉన్నాడు.

ఆమె మనోభావాలు ఆమెకు ఉండొచ్చు. ఎవరి స్వతంత్రత వారిది... ఆమెను ప్రశ్నించే హక్కు మాకు లేదు. ఆమె ప్లాన్ ఏలో భాగంగా ఏదో మాట్లాడింది. ప్లాన్ బీలో ఏం చేస్తుందో.. ఆమె మనసులో ఉన్నది మాకెలా తెలుస్తుంది. కవిత గారు పోయారు. అలానే ఎవరి నిర్ణయం వాళ్లు తీసుకుంటారు. మాకు సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీలపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మేం కాంగ్రెస్‌లోనే ఉంటాం' అని మురళీ వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గ విషయాలు మాట్లాడేందుకు ప్రజాభవన్‌కు వచ్చానన్నారు. తాను ఎప్పుడూ ముఖ్యమంత్రి గురించి, వ్యక్తిగతంగా ఎవరి గురించీ మాట్లాడలేదన్నారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో హైకమాండ్‌దే తుది నిర్ణయమని, ఏఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా శిరసావహించాల్సిందేనన్నారు. సురేఖ విషయంలోనూ హైకమాండ్‌దే తుది నిర్ణయమని, ఈ విషయంలో సీఎం అభిప్రాయమే తన అభిప్రాయమన్నారు.

**ఒళ్లు దగ్గర పెట్టుకో రాధాకృష్ణ: రాజగోపాల్ రెడ్డి**

రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానల్, ఆ చానల్ ఎండీ రాధాకృష్ణకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఏబీఎన్ చానల్ ఎవరికి సపోర్ట్ చేస్తోంది. కొంచెం ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉంటే మంచిది. లేదంటే మర్యాద దక్కదు. మా కెపాసిటీ ఏంటో చూపిస్తే మీ చానల్, పేపర్ ఉండవు. తెలంగాణలో నిజమైన ఉద్యమకారులు, నిజాయితీపరులు ఎంతోమంది ఉన్నారు. ఇతర పార?ీటల నుంచి వచ్చిన వ్యక్తులు ఉన్నతస్థాయిలో ఉండొచ్చు. అంతమాత్రాన పార్లమెంటులో తెలంగాణ కోసం కొట్లాడిన మాలాంటి వ్యక్తులను కించపరచొద్దు. అసలైన కాంగ్రెస్ రక్తం మాది. మా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా కథనాలు రాస్తే బాగుండదని హెచ్చరిస్తున్నా. మీడియా ముసుగులో మమ్మల్ని బలహీనపర్చే విధంగా ప్రయత్నించడం మంచిది కాదు. ఎవరు చేస్తున్నారో వారికే చెబుతున్నా. కొందరు వ్యక్తుల గురించి, వారిని బలంగా చేసేందుకు నా లాంటి వారిని బలహీనులను చేయొద్దు. జాగ్రత్తగా ఉండండి... ఇలాంటి చానళ్లు, పేపర్లు 100 పెడతా. మాకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదు' అని రాజగోపాల్‌రెడ్డి హెచ్చరించారు.

# విధానాలు రూపొందించిన విద్యాశాఖే ఉల్లంఘించింది
## విదేశీ పర్యటనకు టీచర్ల ఎంపికపై తీవ్ర విమర్శలు

నిబంధనలను రూపొందించిన విద్యాశాఖే వాటిని అతిక్రమించడం ఆరోపణలు, విమర్శలకు దారితీస్తోంది. విదేశాల విద్యా వ్యవస్థలను అధ్యయనం చేసే లక్ష్యంతో ఆయా దేశాలను సందర్శించే ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదులు, ఉదంతాలు వస్తున్నా విద్యాశాఖ ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. మొదటి వడతలో భాగంగా ఒక్కో దేశానికి 40 మంది చొప్పున అధికారులు, ఉపాధ్యాయులు కలిపి మొత్తం 160 మందిని నాలుగు బృందాలుగా ఫిన్లాండ్, జపాన్, సింగపూర్, వియత్నాం దేశాలకు పంపాల్సి ఉంది.




**ఇతర ఉపాధ్యాయులూ వెళ్లొచ్చు కదా?**

టీచర్లకు విదేశాల్లో శిక్షణ, అధ్యయనంలో భాగంగా ఇప్పటికే ఫిన్లాండ్ టూర్ పూర్తయింది. ఇటీవలే జపాన్, సింగపూర్ పర్యటనల కోసం ఎంపికైన ఉపాధ్యాయుల జాబితాను కూడా విద్యాశాఖ విడుదల చేసింది. అయితే ఇందులో పలువురి ఎంపికకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘించినట్లు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీని గురించి ఫిర్యాదులు చేస్తున్నా ఫలితం లేదంటూ పేర్కొంటున్నాయి. ఒకవేళ నిబంధనల్లో సడలింపు ఉన్నట్లు అధికారికంగా ప్రకటిస్తే ఆసక్తి ఉన్న ఇతర ఉపాధ్యాయులకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం లభిస్తుంది కదా? అంటూ ప్రశ్నిస్తున్నాయి.

**ప్రధాన అర్హతా ప్రమాణాలు :**

వయస్సు 55 సంవత్సరాల లోపు ఉండాలి.
కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉండాలి.
ఉపాధ్యాయుడు పనిచేసే పాఠశాలలో కనీసం 100 మంది విద్యార్థులు ఉండాలి.
ఉపాధ్యాయులు లేదా అధికారులపై ఎలాంటి ఛార్జి?షీట్లు, క్రిమినల్ కేసులతో పాటు ఎటువంటి నేర ఆరోపణలపై విచారణ పెండింగ్? ఉండకూడదు.
గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు లేదా క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న వ్యక్తులను ఎంపిక చేయకూడదు.

**విద్యార్థులు తక్కువగా ఉన్నా ఎంపికయ్యారు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ ప్రైమరీ స్కూల్ టీచర్ సింగపూర్ పర్యటనకు ఎంపికయ్యారు. అయితే ఆ పాఠశాలలో కేవలం 49 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్?జీటీ) కేటగిరీలో కేవలం ఇద్దరు అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నందున వారి పనితీరును పరిశీలన చేసిన తర్వాతే ఎంపిక చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇదే జిల్లాలో మరో పాఠశాలలో 100 కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఒక స్కూల్ అసిస్టెంట్ హోదాలో ఉన్న ఉపాధ్యాయుడు జపాన్ పర్యటనకు ఎంపికయ్యారు. పాఠశాలలో కనీస విద్యార్థుల సంఖ్య ఉండాలన్న నిబంధనను కచ్చితంగా అమలు చేస్తారని చాలా మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోలేదు.

**నైతికంగా అతని ఎంపిక సరికాదు**


ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోనే ఓ పాఠశాల నుంచి ఒక స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) సింగపూర్ పర్యటనకు ఎంపికయ్యారు. అయితే గతంలో ఇతను బోగస్ మెడికల్? బిల్లులను సమర్పించాడని విద్యాశాఖ విచారణలో తేలడంతో అతణ్ని సస్పెండ్ చేయడంతో పాటు మూడు ఇంక్రిమెంట్లు కోత పెడుతూ శిక్ష విధించారు. అతనిపై ఉన్న కేసు కోర్టులో కొట్టేశారని అధికారులు చెబుతున్నప్పటికీ ఈ ఎంపిక నైతికంగా సరికాదని విద్యావేత్తలు విమర్శిస్తున్నారు.

**అధికారులకు ఏజ్ లిమిట్ లేదు**

జపాన్ పర్యటనకు వెళ్లేందుకు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఇన్‌ఛార్జ్ ఎమ్ఈవో ఎంపికయ్యారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడైన ఈయన సర్వీసు పూర్తి కావడానికి కేవలం ఒక సంవత్సరం మాత్రమే మిగిలి ఉంది. 55 ఏళ్ల వయోపరిమితి నిబంధనను ఉల్లంఘించి ఆయనను ఎంపిక చేశారు. అధికారుల విభాగానికి వయసు నిబంధన వర్తించదని, ఆయా జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీల ద్వారా ఈ ఎంపిక చేసినట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ పేర్కొన్నారు. అయితే ఇలా ఎక్కువ కాలం సర్వీసులో ఉన్న చాలా మంది ఉపాధ్యాయులను విస్మరించడం గమనార్హం. జపాన్ పర్యటన జాబితాలో కొంతమంది విద్యాశాఖ అధికారులు కూడా ఉన్నారు. వారిలో ఇద్దరు వివిధ ఆరోపణలకు సంబంధించి విచారణను ఎదుర్కొంటున్నారు. ఆ అంశాలను పరిశీలించకుండానే వారిని ఎంపిక చేశారు. విదేశీ టూర్లకు సంబంధించిన జాబితా విడుదలైన తర్వాత వారి స్థానంలో ఇప్పుడు మరో ఇద్దరిని ఎంపిక చేయడం విద్యాశాఖపై ఆరోపణలకు తావిస్తోంది.

# స్మార్ట్ కార్డులపై క్రెడిట్ వార్

**నల్గొండ :** తెలంగాణలో కొత్తగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ వివాదం ముదురుతోంది. కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్.. కేంద్రం ఖఓఉఐంజ కింద భారీగా సబ్సిడీ భరిస్తున్నప్పటికీ రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణలో సన్నబియ్యం పంపిణీకి తాము కూడా భారీగా నిధులు వెచ్చిస్తున్నామని స్పష్టం చేస్తోంది.రేషన్ బియ్యం విషయంలో కేంద్రం, రాష్ట్రం రెండింటికీ ఆర్థిక బాధ్యతలు ఉన్నాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం, ఖఓఉఐంజ కింద పేదలకు అందించే ధాన్యంపై కేంద్ర ప్రభుత్వం భారీ సబ్సిడీని భరిస్తోంది. అదే సమయంలో లబ్ధిదారుల గుర్తింపు, ధాన్యం రవాణా, నిల్వ, రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ వంటి వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వానికి కీలక పాత్ర ఉంది.తెలంగాణ ప్రభుత్వం కేంద్రం అందించే కోటాకు అదనంగా లబ్ధిదారులకు సన్నబియ్యం అందించేందుకు సొంత నిధులు ఖర్చు చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్నారు. దీంతో మొత్తం రేషన్ వ్యవస్థకు సంబంధించిన ఖర్చును పూర్తిగా కేంద్రానిదే లేదా పూర్తిగా రాష్ట్రానిదే అని చెప్పడం వాస్తవ పరిస్థితిని సరళీకరించినట్లే అవుతుంది.కేంద్రం సన్నబియ్యం వ్యయాన్ని పూర్తిగా భరిస్తే ప్రధాని మోదీ ఫొటో పెట్టేందుకు అభ్యంతరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. కేంద్రం మాత్రం వేల కోట్ల రూపాయల మేర నిధులు, సబ్సిడీలు అందిస్తున్నప్పుడు తమ పాత్రను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వాదిస్తోంది.కానీ ఇక్కడ మరో కీలకమైన ప్రశ్న తలెత్తుతోంది. ప్రజల కోసం ఖర్చు చేస్తున్న ప్రజాధనంతో అందించే సంక్షేమ పథకాలకు రాజకీయ నాయకుల ఫొటోలు అవసరమా?రేషన్ కార్డు అనేది పేదల ఆహార హక్కుతో ముడిపడిన అధికారిక పత్రం. అది ఏ పార్టీకి చెందిన ప్రచార సాధనం కాదు. సంక్షేమ పథకాలపై రాజకీయ నేతల ఫొటోల కోసం కేంద్రం, రాష్ట్రం పోటీ పడటం కంటే.. ఆ పథకాల ప్రయోజనం ప్రజలకు ఎంత సమర్థంగా చేరుతుందన్నదే ముఖ్యం.రేషన్ బియ్యం కోట్లాది కుటుంబాల జీవితాలను నేరుగా ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ పథకం ద్వారా రాజకీయ




మైలేజ్ పొందాలని కేంద్రం, రాష్ట్రంలోని అధికార పార్టీలు రెండూ కోరుకోవడం సహజమే.బియ్యం వెనుక ప్రధాని మోదీ ప్రభుత్వం ఉందన్న సందేశం బలంగా వెళ్తే బీజేపీకి ప్రయోజనం. అదే సమయంలో సన్నబియ్యం, అదనపు కోటా, పంపిణీ వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటే కాంగ్రెస్‌కు రాజకీయ లాభం.అందుకే బియ్యం కంటే 'క్రెడిట్' పెద్ద అంశంగా మారుతోంది.కిషన్ రెడ్డి ప్రతిపాదించినట్లుగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కేంద్రం నేరుగా రేషన్ పంపిణీ చేయడం కూడా ఆచరణలో అంత సులభమైన విషయం కాదు. రేషన్ వ్యవస్థ అనేది కేవలం బియ్యం సరఫరా కాదు. లబ్ధిదారుల డేటా, రవాణా, గోదాములు, రేషన్ డీలర్ల వ్యవస్థ, స్థానిక పర్యవేక్షణ వంటి అనేక అంశాలతో కూడిన సంక్లిష్ట వ్యవస్థ. కేంద్రం సమాంతరంగా మరో పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయడం కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో కొత్త సమస్యలకు దారితీసే అవకాశం ఉంది.కేంద్రం ఎంత ఖర్చు చేస్తోంది? రాష్ట్రం ఎంత భరిస్తోంది? కార్డుపై ఎవరి ఫొటో ఉండాలి? అనే రాజకీయ వాదనల మధ్య అసలు లబ్ధిదారుడి సమస్య పక్కకు వెళ్లకూడదు.పేదలకు బియ్యం సకాలంలో అందుతోందా? నాణ్యత ఎలా ఉంది? అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ చేరుతోందా? పంపిణీలో పారదర్శకత ఉందా? ఇవే ప్రధాన ప్రశ్నలు కావాలిరేషన్ కార్డుపై ఎవరి ఫొటో ఉన్నా.. ప్రజలకు కావాల్సింది రాజకీయ ప్రచారం కాదు, తమ హక్కుగా అందాల్సిన నాణ్యమైన ఆహారం. అందుకే ఈ వివాదంలో గెలవాల్సింది కేంద్రం కాదు, రాష్ట్రం కాదు. లబ్ధిదారుడే గెలవాలి.

## అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ

-మొదటిపేజీ తరువాయి

కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. కేఎన్ఎస్‌యూ విశిష్ట సంస్కృతి రాష్ట్రానికి తీసుకురావాలనుకుంటున్నామని తెలిపారు.

**యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా**

తెలంగాణ రాష్ట్రంలో యువ అథ్లెట్లకు ప్రపంచ స్థాయి క్రీడా సామర్థ్యాలు నేర్చుకునే కొత్త అవకాశాలు సృష్టించేలా ఎంవోయూ చేసుకోవడంలో క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అధికారులు కీలక పాత్ర పోషించారంటూ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మన దేశం 2036 ఒలింపిక్స్ వైపు చూస్తున్న సందర్భంలో కేవలం ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, భారత్ గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను తయారు చేసేందుకు తెలంగాణ సిద్ధమవుతోందన్న సీఎం యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా అంటూ వ్యాఖ్యానించారు.

**అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ**

కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం తెలంగాణ క్రీడా రంగానికి చరిత్రాత్మక ముందడుగని క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభివర్ణించారు. ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణను రాష్ట్ర క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మన ప్రతిభకు అంతర్జాతీయ వేదికలు మరింత చేరువ కానున్నాయని వివరించారు.

## వచ్చే నెలలో కొత్త పింఛన్లు!

-మొదటిపేజీ తరువాయి

మొదలైంది. మంగళవారం వరకు 3,03,066 మంది అర్జీలు పెట్టుకున్నారు. ఇంకా ఆరు రోజుల గడువు ఉండగా మరో రెండు లక్షల దరఖాస్తులు వస్తాయని సెర్ప్ అంచనా. 2.5 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ సంస్థ తెలిపింది. ఈ మేరకు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపిక ప్రక్రియలో మహిళా సంఘాలు సాయం చేయాలని సెర్ప్ సూచించింది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధికారుల నివేదికలు మండల, పట్టణాల ద్వారా జిల్లా కలెక్టర్లకు, అక్కడి నుంచి సెర్ప్ ప్రధాన కార్యాలయానికి చేరుతుంది. వాటిని పరిశీలించి సీఈవో కొత్త లబ్ధిదారులను ఖరారు చేస్తారు.

**ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రక్రియ వేగవంతం**

చేయూత పింఛను దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేశామని డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం 25 మంది ఆపరేటర్లతో ఆన్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియను ముమ్మరం చేశామని ఆయన చెప్పారు. ఇప్పటివరకు 2,600 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రాసెస్ చేశామన్నారు. 1,660 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, విచారణ పూర్తి చేసిన తర్వాత ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుల నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నామని ఆయన వెల్లడించారు.

## చినుకు జాడేది?

-మొదటిపేజీ తరువాయి

46. 47 సెంటీమీటర్ల వర్షం నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో సాధారణం కంటే 14 శాతం లోటు వర్షపాతం ఉంది. సీజన్‌లో ఇప్పటివరకు భారీ వర్షాలు నమోదు కా లేదు. రుతుపవనాల కదలికలు చురుకుగా ఉన్నప్పటికీ వేగంగా వీస్తున్న గాలుల ప్రభావంతో వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడడంలేదని నిపుణులు చెబుతున్నారు.

15 జిల్లాల్లో లోటు...: రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు తేలికపాటి వర్షాలే నమోదయ్యాయి. ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసినప్పటికీ ఎక్కువ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులున్నాయి. ఇప్పటివరకు 15 జిల్లాల్లో 20 శాతం కంటే అధికంగా లోటు వర్షపాతం నమోదైంది. మరో 16 జిల్లాల్లో వర్షపాతం సాధారణమని వాతావరణ శాఖ చెబుతున్నప్పటికీ ఇందులోనూ చాలా జిల్లాల్లో 10 నుంచి 15శాతం లోటు ఉన్న జిల్లాలు ఆరు జిల్లాలున్నాయి. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా వర్షపాతం తీరును పరిశీలిస్తే... కేవలం రెండు మండలాల్లో మాత్రమే అత్యధిక వర్షపాతం నమోదైంది. 73 మండలాల్లో అధిక వర్షపాతం, 269 మండలాల్లో సాధారణ వర్షపాతం, 273 మండలాల్లో లోటు వర్షపాతం, నాలుగు మండలాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదైంది.

**జిల్లాల వారీగా వర్షపాతం తీరు...**

లోటు: ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగుడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, మేడ్చల్--మల్కాజ్‌గిరి, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, సూర్యాపేట్, ఖమ్మం, నారాయణపేట.
సాధారణం: కుమ్రుంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, ములుగు
అధికం: కామారెడ్డి, మెదక్

**మరో పదిరోజులు అంతంతే...**

రాష్ట్రంలో వర్షాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని, ఈ నెల రెండో వారం నుంచి ఇప్పటివరకు వర్షాలు అత్యంత పరిమితంగానే ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షానికి అనుకూల వాతావరణం ఏర్పడడం లేదని, రుతుపవనాలు విరామదశలో ఉన్నట్లు పేర్కొంటున్నారు. రానున్న పది రోజుల వరకు వర్షాలు తక్కువగా నమోదవుతాయని అభిప్రాయపడుతున్నారు. సెప్టెంబర్‌లో బంగాళాఖాతంలో ఒకటి రెండు బలమైన అల్పపీడనాలు ఏర్పడితే పరిస్థితి పూర్తిగా మారవచ్చని, సెప్టెంబర్ 10వ తేదీ తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ అల్పపీడనం పశ్చిమ/వాయవ్య దిశలో కదిలితే రాష్ట్రంలో వర్షాలకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## అధ్యక్షా పదవులు ఎప్పుడు...

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చి మూడేళ్ల సమయం గడుస్తున్నా, పార్టీ కోసం పని చేసిన క్షేత్రస్థాయి కార్యకర్తలను కాంగ్రెస్ నాయకత్వం కనీసం పట్టించుకోకపోవడంపై పార్టీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం తమ పదవులు, అధికారిక ప్రాధాన్యతలకే పరిమితమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జుల వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, కార్యకర్తల గుర్తింపు విషయంలో వారి నిర్లక్ష్యాన్ని ప్రశ్నించడం పార్టీలో జరుగుతున్న అంతర్గత పోరుకు అద్దం పడుతోంది.సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు, వివిధ కార్పొరేషన్లు , స్థానిక నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం వెంటనే ప్రతిపాదనల జాబితాను అందజేయాలని మహేష్ గౌడ్ పలుమార్లు మంత్రులు, ఎమ్మెల్యేలను కోరినప్పటికీ, వారి నుంచి ఆశించిన స్పందన రాకపోవడం శోచనీయం. నియోజకవర్గ స్థాయిలో కష్టపడిన నాయకుల వివరాలను పంపాల్సిందిగా పదే పదే సూచిస్తున్నా, నేతలు జాబితాలను పంపడంలో జాప్యం చేస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో 70 శాతం పదవులను ఏళ్లనుంచి పార్టీని నమ్ముకుని ఉన్న పాతవారికి, 30 శాతం పదవులను కొత్తగా వచ్చిన వారికి సిఫార్సు చేయాలని స్వయంగా పార్టీ అధినేతే బతిమాలుతున్నట్లుగా కోరుతున్నా నేతలు పట్టించుకోకపోవడం పట్ల కేడర్ తీవ్ర ఆగ్రహంతో ఉంది.అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు పదవులు, ప్రాధాన్యతలు దక్కితే చాలన్నట్లుగా కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాత్రింబవళ్లు శ్రమించి పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన సాధారణ కార్యకర్తలు, ఇప్పుడు తమ సమస్యలు చెప్పుకుందామన్నా మంత్రులు, ఎమ్మెల్యేల దర్శనం దొరకని పరిస్థితి నెలకొంది. కనీసం తమకు రావలసిన నామినేటెడ్ పోస్టుల విషయంలోనైనా న్యాయం జరుగుతుందా అంటే, నేతల అలసత్వం వల్ల ఆ ప్రక్రియ కూడా మూలనపడిపోతోందని కింది స్థాయి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేడర్‌ను గౌరవించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ స్వార్థ రాజకీయాలను, వర్గపోరును పక్కనపెట్టి తక్షణమే నామినేటెడ్ పోస్టుల జాబితాలను టీపీసీసీకి పంపించకపోతే, కింది స్థాయిలో మొదలైన ఈ అసంతృప్తి జ్వాలలు పార్టీకి పెద్ద గండంగా మారే ప్రమాదం ఉంది

## బిజ్వారం గ్రామంలో మాజీ ఎంపీపీ ఇంట్లో భారీ చోరీ: నిందితుల కోసం పోలీసుల గాలింపు

**మల్దకల్: జూలై 26 (న్యూస్ లైన్)**మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఘోర దొంగతనం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు, మాజీ ఎంపీపీ రాజారెడ్డి నివాసంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితుల సమాచారం మేరకు మల్దకల్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) కొండ శ్రీహరి తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

దొంగతనం జరిగిన తీరును, ఇల్లంతా చెల్లాచెదురుగా పడి ఉన్న వస్తువులను ఎస్సై క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన బాధితులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై శ్రీహరి బాధితులకు తెలిపారు.

ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించినట్లు పోలీసులు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, నిందితుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు ఎస్సై వెల్లడించారు. త్వరలోనే దొంగలను పట్టుకుని సొత్తును రికవరీ చేస్తామని ఆయన బాధితులకు భరోసా ఇచ్చారు.

## బిజ్వారం గ్రామంలో మాజీ ఎంపీపీ ఇంట్లో చోరీ..



**మల్దకల్ ఆగస్టు 26 :**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. మాజీ ఎంపీపీ రాజారెడ్డి కృష్ణారెడ్డి ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి చోరీకి పాల్పడినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దుండగులు ఇంట్లోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి వచ్చిన అనంతరం తలుపులు, ఇంట్లోని వస్తువులు పరిశీలించగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న మల్దకల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఇంటిని పరిశీలించారు. మల్దకల్ ఎస్సై కొండ శ్రీహరి ఆధ్వర్యంలో పోలీసులు చోరీ ఘటన పై దర్యాప్తు చేపట్టారు. ఇంట్లోని పరిసరాలను పరిశీలించి ఆధారాలను సేకరించే ప్రయత్నం చేశారు. చోరీకి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి క్లూ లభించలేదని ఎస్సై తెలిపారు. చోరీలో ఎంతమేరకు నగదు, బంగారు ఆభరణాలు లేదా ఇతర విలువైన వస్తువులు అపహరణకు గురయ్యాయనే వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది. దుండగులను గుర్తించేందుకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ద

## ప్రవక్త మహమ్మద్ బోధనలు మానవాళికి మార్గదర్శకం

| ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:** మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గాంధీ చౌక్‌లోని మహమ్మదీయ మసీదుతో పాటు వనపర్తి 2వ వార్డులోని మసీదులో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ జీవితం, బోధనలు యావత్ మానవాళికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రేమ, కరుణ, దయ, నిజాయితీ, సహనం, సోదరభావం, పేదల పట్ల ఆదరణ వంటి గొప్ప మానవతా విలువలను ప్రవక్త ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ శాంతి, సామరస్యంతో జీవించాలని ప్రవక్త మహమ్మద్ బోధించారని ఎమ్మెల్యే తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, పేదలకు సహాయం చేయడం, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించడం ఆయన బోధనల్లోని ముఖ్యమైన సందేశాలని అన్నారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రవక్త మహమ్మద్ బోధనలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ మానవత్వంతో మెలగాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గం అన్ని మతాలు, వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించే ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.

మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాలను నింపాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమాల్లో వనపర్తి పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఎస్ఎల్ఎన్ రమేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, కౌన్సిలర్లు క్రాంతి, పరుశురాం, బి.కృష్ణ, ఏర్పుల రవి, పాల రవి, రఘు, మైనార్టీ నాయకులు రహీం, రఫిక్, సలీం, వక్ఫ్ బోర్డు సభ్యులు, ఆర్‌టీఏ సభ్యుడు జహంగీర్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అబ్రార్, సమీర్, మైనార్టీ నాయకులు వసీం, ఇర్ఫాన్, జమీల్, ఆయూబ్ ఖాన్, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేతా.

| శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట మాజీ డైరెక్టర్ కసర బోయిన లింగయ్య యాదవ్ సౌజన్యంతో



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 26.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో అరూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం రవ సత్యం అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించినారు అని తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10000 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట మాజీ డైరెక్టర్ యాదవ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కసర బోయిన లింగయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలెపాక చెమయ్య సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి తుమ్మల సంతోష్ కసరబోయిన నరసింహ కాలేరు చందర్ గ్రామ ప్రముఖులు తదితరులు అందరు పాల్గొన్నారు.

# ఏన్కూరులో మంత్రి తుమ్మల పర్యటన

| పూర్ణకుంభ స్వాగతం.. స్వామివారి దర్శనం




**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఆగస్టు 26 2026:** రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఏన్కూరు మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా రేపల్లెవాడ నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఆర్. సమత, ఆలయ ఈఓ ఉడతనేని రామారావు, ఆలయ సిబ్బంది ఆలయ సంప్రదాయాల ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి మహాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు, సిబ్బంది పట్టు వస్త్రాలతో మంత్రిని సత్కరించారు. ఆలయ విశిష్టత, సంప్రదాయాల గురించి అధికారులు మంత్రికి వివరించారు.

స్వామివారి దర్శనం అనంతరం మంత్రి ఏన్కూరు మండలంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన శుభకార్యాలకు హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొని శుభకార్యాలు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

మంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఆయనను కలిసి ఆత్మీయంగా పలకరించారు. మండలంలో మంత్రి పర్యటనతో ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది. ఈ కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

ప్రతి తండాలో సేవాలాల్ ఆలయ నిర్మాణానికి కృషి: ఎమ్మెల్యే మేఘారెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**గిరిజనుల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.

వనపర్తి పాత మార్కెట్ యార్డులో బుధవారం బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన యువతులు తీజ్ మొలకలతో ఎమ్మెల్యేను సత్కరించారు.

తీజ్ పండుగ బంజారా సమాజ సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. ఈ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ప్రతి గిరిజన తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ స్మృతివనం ఏర్పాటుకు రూ.200 కోట్లతో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గిరిజనుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.

వనపర్తి పట్టణంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని బంజారా సేవా సంఘం నాయకులు కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు, గిరిజన పెద్దలు, మహిళలు, యువతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించాలి

వనపర్తిలో రాపిడో సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి




**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**
ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.

వనపర్తి పట్టణంలో నూతనంగా ప్రారంభించిన రాపిడో సేవలను బుధవారం ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 180 మంది రైడర్లతో సేవలు ప్రారంభించడం సంతోషకరమన్నారు. పట్టణంలో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుండటంతో రాపిడో సేవలు వారికి సమయాన్ని ఆదా చేసి, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని తెలిపారు.

రాపిడో నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, అవసరమైన అనుమతులు, పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు.

రాపిడో సేవల ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన రవాణా, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల కల్పనకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, ఆర్టీఏ సభ్యులు, రాపిడో నిర్వాహకులు, రైడర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో చెలగాటమా? పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు ఎటు?

రంగారెడ్డి జిల్లా బీజేపీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి




**సి కే న్యూస్ షాద్ నగర్ :ఆగస్టు 26:**పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన ప్రభుత్వం జీఓ నం.97ను పునఃపరిశీలించాలని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో–కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

విద్యార్థుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపిన బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర విద్యార్థి నాయకులపై కేసులు నమోదు చేయడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచనల మేరకే ఈ కేసులు నమోదయ్యాయనే అనుమానం ఉందని పేర్కొన్నారు.

విద్యార్థులు తమ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై, ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత అని స్పష్టం చేశారు.

ప్రజల తరఫున గొంతెత్తిన నాయకులపై కేసులు నమోదు చేసి ఉద్యమాలను అణచివేయాలని చూస్తే తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. "విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడితే కేసులు పెడతారా? ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసు కేసులతో భయపెడతారా?" అని ఆయన ప్రశ్నించారు.

శాంతియుత నిరసనలకు సైతం కేసులు నమోదు చేసే పరిస్థితి రావడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీజేపీ నాయకులు, విద్యార్థులు వెనక్కి తగ్గబోరని స్పష్టం చేశారు.

"కేసులు పెట్టి ఉద్యమాలను ఆపలేరు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది. ప్రభుత్వం వెంటనే జీఓ నం.97ను పునఃపరిశీలించి పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపాలి" అని కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

| జీవో 97ను వెంటనే ఉపసంహరించాలి - పసుల నరసింహ యాదవ్

**సి కే న్యూస్ షాద్ నగర్ :ఆగస్టు 26:**షాద్‌నగర్, ఆగస్టు 26: రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని షాద్‌నగర్ నియోజకవర్గ ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నరసింహ యాదవ్ మండిపడ్డారు.

మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థుల విద్య, ఉపాధి అవకాశాలను దెబ్బతీసేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు.

పాలిటెక్నిక్ విద్య అనేది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సాంకేతిక విద్యతో పాటు ఉపాధి అవకాశాలకు బలమైన పునాది అని అన్నారు. అలాంటి విద్యార్థుల ప్రయోజనాలను పట్టించుకోకుండా జీవో 97ను అమలు చేయడం వల్ల వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యా నిపుణులతో ప్రభుత్వం చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.

"విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు అతీతమైన అంశం. వారి విద్యా అవకాశాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. జీవో 97ను వెంటనే ఉపసంహరించి, పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి" అని పసుల నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించి విద్యార్థులకు అనుకూలమైన విధానాన్ని ప్రకటించాలని, లేనిపక్షంలో విద్యార్థుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.



# శ్రీ శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్

బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో నిర్వహించిన శ్రీ శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శబరిమాత ఆశ్రమ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు లిడా. నరేష్ జాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించి, ఆత్మీయ స్వాగతం పలికారు.
అనంతరం డా. నరేష్ జాదవ్ గారు అఖండ జ్యోతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శబరిమాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమ్మ ఆజ్ఞ లేనిది ఈ జగతిలో ఏదీ జరగదు. శ్రావణమాసం శివునికి, అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన పవిత్రమైన మాసం" అని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, కనుగుట్ట గ్రామంలో ఆధ్యాత్మికత, భక్తిభావం మరింతగా పెంపొందాలని కోరుకున్నారు.
అనంతరం కనుగుట్ట గ్రామంలోని శబరిమాత ఆలయంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలోని శబరిమాత భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు తన వంతు కృషి చేస్తామని డా. నరేష్ జాదవ్ గారు తెలిపారు.
భక్తులతో ఆత్మీయంగా మాట్లాడిన ఆయన, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావం, సామాజిక



సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. శబరిమాత ఆశీస్సులతో ప్రజలందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ గారు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రపోల్ చందర్ రెడ్డి గారు, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు దౌలత్ రావు గారు, గుడిహత్నూర్ మండల మాజీ అధ్యక్షులు అంకత్ రవి గారు, ఎస్సీ సెల్ బోథ్ మండల అధ్యక్షులు ఆశన్న గారు, మాజీ సర్పంచ్ మల్లేష్ గారు, బోథ్ వార్డు సభ్యులు షాకీర్ గారు, గిరీష్ గారు, సోహెల్ గారు, కౌసర్ షేక్, శంషుద్దీన్, అమీర్, ఆసిఫ్, పన్నాల శమేందర్ రెడ్డి గారు, సందీప్, కొట్టాల గంగారెడ్డి గారు, మామిడిపల్లి దశరథ్ గారు, గంగన్న గారు,అలాగే కనుగుట్ట శబరిమాత ఆశ్రమ కమిటీ అధ్యక్షులు కుమ్మరి బోజన్న గారు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు,శబరిమాత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మెగా.ఉచిత వైద్య శిబిరం హార్వెస్ట్ మినిస్ట్రీస్ మరియు ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంయుక్త ఆధ్వర్యంలో కుమారి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించరూ



సికే న్యూస్ నేరడిగొండ
ఈ శిబిరంలో కుమారి పరిసర గ్రామాల ప్రజలకు ఉచితంగా400 మందికి వైద్య సేవలు అందించడంతో పాటు రక్త పరీక్షలు, బీపీ మరియు షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్స్-రే, దంత వైద్య పరీక్షలు, స్త్రీల ఆరోగ్య పరీక్షలు మరియు ఈసీజీ పరీక్షలు నిర్వహించారు
అర్హులైన రోగులకు వైద్యుల సూచనల మేరకు ఉచితంగా కంటి అద్దాలు మందులు పంపిణీ చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు హార్వెస్ట్ మినిస్ట్రీస్ కోఆర్డినేటర్ శ్రీధర్ మాట్లాడుతూ మారుమూల, గ్రామీణ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడమే తమ డైరెక్టర్ శ్రీ. రాయపాటి కాలేబ్ గారి లక్ష్యమని తెలియజేశారు. ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ మెడికల్ ఇంచార్జ్ జయరాజ్, క్యాంపులో జరిగే పరీక్షల వివరాలు తెలియజేశారు.
అనంతరం కుమారి గ్రామ సర్పంచ్ శ్రీమతి. అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, మాజీ జెడ్పీటీసి భీమిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాజు యాదవ్, వార్డు సభ్యులు మాట్లాడుతూ, ఇంత పెద్ద వైద్య శిబిరం తమ గ్రామంలో జరగడం ఇదే మొదటిసారని, ప్రజల ఆరోగ్యం కొరకు ఆలోచించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు హార్వెస్ట్ మినిస్ట్రీస్, హ్యాండ్ ఆఫ్ హోప్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, పాస్టర్ పిడుగు సునీల్, హార్వెస్ట్ మరియు ఆశ్రయం మెడికల్ టీం, వైద్యులు, వైద్య సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రజలకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు



సి కె న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్ మిలాద్ ఉన్ నబీ ర్యాలీ బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్
ప్రశాంత వాతావరణంలో ర్యాలీ కొనసాగేందుకు పటిష్ట బందోబస్తు
మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో పాటు జిల్లా ప్రజలందరికీ మిలాద్ ఉన్ నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
పండుగ సందర్భంగా పట్టణంలో నిర్వహించే ర్యాలీలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ర్యాలీ మార్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి, శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.
ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ శాంతి, సోదరభావం, సామరస్యంతో పండుగను జరుపుకోవాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లాలో అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోనాల మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**కొత్త సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్**



సీకే న్యూస్ బోత్
సోనాల మండలం సాకేరా గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామ ప్రజలు డీసీసీ అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ గారికి శాలువాతో సత్కరించారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం సాకేరా గ్రామంలోని జగదాంబ అమ్మవారి ఆలయాన్ని, సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు డా. నరేష్ జాదవ్ గారికి స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా లిడా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.
గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సాకేరా సర్పంచ్ జాదవ్ మోతిసింగ్ గారు,మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ గారు, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి గారు,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రపోల్ చందర్ రెడ్డి గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సోనాల మండల అధ్యక్షులు గాజుల పోతన్న గారు,గుడిహత్నూర్ మండల అధ్యక్షులు దౌలతరావు గారు,గుడిహత్నూర్ మాజీ మండల అధ్యక్షులు అంకత్ రవి గారు,ఎస్సీ సెల్ బోథ్ మండల అధ్యక్షులు ఆశన్న గారు,మాజీ సర్పంచ్ మల్లేష్ బోథ్ వార్డు సభ్యులు షాకీర్, మరియు గిరీష్ గారు, సోహెల్ గారు, సన్నీ రెడ్డి గారు,మహమ్మద్ గారు, కౌసర్ షేక్, శంషుద్దీన్, అమీర్, ఆసిఫ్, పన్నాల శమేందర్ రెడ్డి, జాదవ్ రామచందర్ గారు. యాదవ్ కాకాజీ గారు. రాథోడ్ రమేష్ గారు.సంతోష్ గారు. మహమూద్, శ్రీనివాస్ గారు
అమృతరావ్ పార్టీలు గారు. బుర్కే రాందాస్ గారు. లాలూ రామ్ గారు,హరి సింగ్ గారు, సందీప్ కొట్టాల, గంగారెడ్డి, దశరథ గారు, గంగన్న ఇటడి రాజు రెడ్డి
సున్నం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## బాజీరావు బాబా ఆలయ సమీపంలో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ....

**చేసిన సామ రూపేష్ రెడ్డి....**

సీకే న్యూస్ బేల మండలంలోని సాంగిడి గ్రామంలో బుధవారం బాజీరావు బాబా ఆలయ సమీపంలో ఎస్‌డీఎఫ్ ఐదు లక్షల నిధులతో చేపట్టనున్న షెడ్డు నిర్మాణ పనులకు యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.
అనంతరం యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక మార్గంలో నడిస్తే సుఖసంతోషాలతో జీవించడంతో పాటు అందరితో సఖ్యతగా,కలిసిమెలిసి ఉంటారని ఆయన అన్నారు.షెడ్డు నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ 5 లక్షలు నిధులు మంజూరు చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు సామ రూపేష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం బాజీరావు బాబా భక్తులు షెడ్డు మంజూరు చేసినందుకు యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి,గ్రామ సర్పంచ్ భూపతిరెడ్డి,ఉప సర్పంచ్ జిమ్మ శేఖర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ నర్సారెడ్డి గార్లను శాలువతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వినోద్,సతీష్,మంచికంటి ఉషన్న,సునీల్,సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మేకల జితేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్ నవగరే,రవీందర్



పటేల్,సునీల్,సుధాకర్,మారుతి,లాస్మన్న,విలాస్,దయాకర్ పటేల్,దేవన్న,ప్రవీణ్,నందు,తదితరులు ఉన్నారు.

## కాటేపెల్లి స్వామి గారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సురకంటి మురళీధర్ రెడ్డి .



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న సంఘము గ్రామంలో ఇటీవల లిస్వర్గస్తులైనారు కాటేపల్లి స్వామి వారి కుటుంబానికి సుర్కంటి మురళీధర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రామాలయం గుడి చైర్మెన్ వరికుప్పల మల్లేశం, పుస్కూరి అంజయ్య బీనామోని శ్రీశైలం జక్కుల వెంకటేష్ జక్కుల బిక్షపతి బీనామోని నవీన్ పాల్గొన్నారు.

## అదిలాబాద్‌లో వైభవంగా ఓనం వేడుకలు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సీకే న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాదు:కేరళ తరహాలోనే బెల్లూరి అయ్యప్ప ఆలయం వద్ద ఓనం మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాదు గ్రామీణ మండలం బెల్లూరి అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన ఓనం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేరళలో ఏ విధంగా ఓనం పండుగ జరుగుతుందో, అదే రీతిలో అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమం, అభిషేకం, దీక్షా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారని తెలిపారు. గత 25 సంవత్సరాల నుంచి ఈ టెంపుల్ చరిత్ర కొనసాగుతోందని, దేశవ్యాప్తంగా ఓనం పండుగను జరుపుకున్నట్లే మన జిల్లాలో సైతం జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది తాను ఓనం పండుగలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. భగవంతుని దర్శనం చేసుకుని, ఆశీస్సులు తీసుకుని జిల్లా అన్ని రంగాల్లో మరింత ముందుకు వెళ్లేందుకు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, చదువులోనూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, భగవంతుడు అందరికీ శక్తినివ్వాలని కోరారు. అదేవిధంగా ఆలయానికి సంబంధించి గత సంవత్సరంలో ఉన్న పెండింగ్ పేమెంట్స్, బిల్స్ అన్నీ క్లియర్ చేసుకుని, మరిన్ని వసతులు సమకూర్చుకుంటూ ఈసారి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఓనం పండుగను మరింత ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు .
ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి రమేష్, గురుస్వాములు గొర్ల కృష్ణ, చంద్ర గణేష్, తిప్పరి సత్యం, గాలి లక్ష్మి, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి గ్రామ సభను ఓటర్లు సద్వినియోగం చేసుకోండి

- **సర్ ప్రక్రియకు గ్రామ సభలే కీలకం**
- **కొత్త ఓటరు నమోదు,అభ్యంతరాల వ్యక్తీకరణ,పేర్లు, చిరునామా ల్లో మార్పులు,,చేర్పులకు అవకాశం**
- **బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్**



సి కె న్యూస్ బోత్:ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా సోనాల మండలం లోని 223 బూత్ లో వచ్చిన నోటీసులను పరిశీలించి కొన్ని సవరణలు చేసి కావాల్సిన పత్రాలను రేపు జరగబోయే గ్రామ సభలో తీసుకొని రావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయడం జరిగింది.యువజన నాయకుడు గుడాల అనీష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 27 న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలు కీలకమని ఈ సభలో ఓటర్ల ముసాయిదా జాబితాలను బీఎల్ఓ లు చదివి వినిపిస్తారని తెలియచేసారు.తొలగించిన ఏఎస్ డిడి (ఆచూకీ దొరకనివి,వలస వెళ్లిన,మృతి చెందిన,డూప్లికేట్) ఓటర్ల వివరాలను క్లుప్తంగా వెల్లడిస్తారని తెలిపారు.ఎలక్షన్ కమిషన్ ఇటీవల విడుదల చేసిన ముసాయిదా జాబితాల ప్రకారం రాష్ట్రం లో మొత్తం 3.38 కోట్ల ఓటర్లలో ఏఎస్ డి డి కింద 73.39 లక్షల పేర్లను తొలగించారని,మిగిలిన 2.64 కోట్ల ఓటర్లలో అనామలిస్ మరియు అన్ మ్యాపింగ్ కింద 92.87 లక్షల మంది ఓటర్లకు ఎన్నికల సంఘం మరియు అధికారులు నోటీసులు ఇచ్చిందన్నారు ..కావున కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ లు అర్హత ఉన్న ప్రతి ఓటరు పేరును తుది జాబితాలో ఉండేలా ప్రతి ఓటును కాపాడేలా కృషి చెయ్యాలని అన్నారు .సోనాల మండలం లో 2846 నోటీసులు వచ్చాయని ప్రతి గ్రామం లోని వార్డు సభ లో ఫారం 6, 7, 8, లను అందుబాటులో ఉంచుతారని ఎవరైనా కొత్త ఓటరు గా నమోదయ్యేందుకు,ముసాయిదా జాబితాలోని పేర్లు మరియు చిరునామాలు వంటి వాటిలో తప్పులు,అక్షర దోషాలుంటే మార్పులు చేర్పులకు వీటిని ఉపయోగించుకోవాలని అక్కడికక్కడే అవసరమైన ఫారాలను నింపి తగిన ఆదారాలతో బీఎల్ ఓ లకు అందచేయాలని సూచించారు.

## ధర్మపురంలో,ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి నూతన గ్రామ కమిటీ ఎన్నిక.



**సీకే న్యూస్ ఆగస్టు 26 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ధర్మపురం గ్రామంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల అధ్యక్షులు సింగరపు పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది,ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు బరిగల ప్రదీప్ కుమార్ మాదిగ, అధికార ప్రతినిధి బరిగల వినోద్ మాదిగ ప్రధాన కార్యదర్శి బరిగల అరవింద్ మాదిగ ప్రధాన కార్యదర్శిబరిగల అఖిల్ మాదిగ ఉపాధ్యక్షులు బరిగల సంగీత్ కోశాధికారి బైరిపాక అజిత్ మాదిగ కార్యదర్శులు బైరిపాక అరుణ్ కుమార్ మాదిగ బరిగల ప్రేమ్ మాదిగ సహాయ కార్యదర్శులు,పులి ప్రణయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు చేగుంట పట్టణ కేంద్రంలో

- ర్యాలీ నిర్వహించిన మసీద్ కమిటీ సభ్యులు
- కులమతాలకు అతీతంగా మండలంలో పండగలు



**ఆగస్టు 26 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ కేంద్రంలో పవిత్ర మిలాద్ ఉన్ నబీ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించిన ముస్లిం సోదరులు, పట్టణ కేంద్రంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ర్యాలీతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.ర్యాలీలో చిన్నారులు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, సోదరభావం, ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రజలకు చాటుతూ ర్యాలీ కొనసాగింది. .పట్టణంలోని ప్రధాన కూడళ్లు, వీధుల గుండా ర్యాలీ కొనసాగడంతో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసు సిబ్బంది చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో మస్జిద్ సదర్ మొహమ్మద్ షకీల్, నాయబ్ సదర్ మొహమ్మద్ రహిమోద్దీన్, కమిటీ సభ్యులు షేక్ గౌస్,మొహమ్మద్ జాలిల్, మొహమ్మద్ అరిఫ్, మస్జిద్ ఇమామ్ అన్వర్ ఉల్ హాక్, అజీమ్, మొజామ్మిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు... ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం...

చిన్నమండవ సర్పంచ్ పర్చరామచంద్ర రావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని సర్పంచ్ పర్చ రామచంద్రరావు తెలిపారు.

ఈ పథకం క్రింద జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజక వర్గానికి 1,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లు చొప్పున, ఒక్కో యూనిట్ విలువ 12 వేలు 100 శాతం ఉచిత సబ్సిడీపై అర్హులైన బీసీ మహిళలకు ఇస్తున్నట్లు తెలిపారు .ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, అలాగే మేరా/మేరు (వీజు=ూ/వీజు=ఖ) కమ్యూనిటీకి చెందిన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం క్రింద అవకాశం ఉంటుందని, కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సర్పంచ్ తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులను స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ పోర్టల్ ద్వారా సమర్పించాలని తెలిపారు.
అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చిన్నమండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు కోరారు.

# నేడు కే.జోజప్ప ఉద్యోగ విరమణ అభినందన సభ

- తట్టేపల్లి ఉన్నత పాఠశాలలో నేడు జోజప్ప ఉద్యోగ విరమణ అభినందన సభ
- విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడనున్న అధికారులు,ఉపాధ్యాయులు
- ఉద్యోగ విరమణ అభినందన సభకు ఏర్పాట్లు పూర్తి



**సికే న్యూస్ పెద్దేముల్ప్రతినిధి, ఆగస్టు 26:**వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోయ జోజప్ప ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా అభినందన సభ నిర్వహించేందుకు పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఏర్పాట్లు చేస్తున్నారు.నేడు( గురువారం ) మధ్యాహ్నం 1 గంటకు తట్టేపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి అతిథులకు అందరికీ భోజన వసతి కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ అభినందన సభకు వికారాబాద్ జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.అదే విధంగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామ్ మస్తా, పెద్దేముల్ మండల విద్యాధికారి పి.నర్సింగ్ రావు, కందనెల్లి జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్.శివకుమార్, పెద్దేముల్ బాలుర జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సునీత గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు.సభకు తట్టేపల్లి జెడ్పీహెచ్ఎస్ సీనియర్ ఉపాధ్యాయురాలు,ఎస్ఏ భౌతికశాస్త్రం బిళ్ళపాటి కవిత సభాధ్యక్షత వహించనున్నారు.రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,మాజీ మండల విద్యాధికారులు కొలుకులపల్లి రఘు కుమార్,మల్యాల యాదగిరి, తిమ్మాపూర్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కప్పరి శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయ అతిథులుగా హాజరుకానున్నారు.అదే విధంగా పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఈడిగి నారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రాథోడ్ ప్రకాష్,తట్టేపల్లి కే.నర్సింహులు, ఇతర నాయకులు,జెడ్పీహెచ్ఎస్ తట్టేపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జాదవ్ సీతాబాయి తదితర గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కోయ జోజప్పను అభినందించనున్నారు.ఈ కార్యక్రమానికి పీఆర్టీయూ,టీఎస్ యూటిఎఫ్,తపస్ సంఘాల ప్రతినిధులు,పెద్దేముల్ మండలంలోని ఉపాధ్యాయులు, తట్టేపల్లి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకానున్నారు. ఉద్యోగ జీవితంలో కోయ జోజప్ప అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనను ఘనంగా సన్మానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపునకు సేవలందించిన కోయ జోజప్ప ఉద్యోగ విరమణ సందర్భంగా ఈ అభినందన సభ నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తమ ఆత్మీయ అభినందనలు తెలియజేయనున్నారు.ఈ కార్యక్రమానికి అందరూ సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కోరారు.

## ఈ నెల 29 నుంచి చెన్నకేశవ స్వామి, నాగదేవత ప్రతిష్ఠాపన మహోత్సవం



- ఆగస్టు 29 నుంచి 31 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు
- మూడు రోజుల పాటు గాజీపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక పండుగ వాతావరణం
- అంగరంగ వైభవంగా జరగనున్న పలు పూజా కార్యక్రమాలు

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , ఆగస్టు 26:**వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి, నాగదేవత ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు,గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఆగస్టు 29వ తేదీ శనివారం నుంచి 31వ తేదీ సోమవారం వరకు మూడు రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక, వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణం నెలకొననుంది.మహోత్సవంలో భాగంగా మొదటి రోజు ఆగస్టు 29న ఉదయం 7.30 గంటలకు స్వస్తివాచకం, గణపతి పూజ, గోపూజ, పుణ్యవచనం, రుత్విగ్వరణం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, మాతృకాపూజ, నాందీ ఇడావాచనం, అంకురారోపణం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం సర్వతోభద్ర మండల దేవతా స్థాపనం, వాస్తుపీఠ స్థాపనం, నవగ్రహ మండల దేవతా స్థాపన, యోగినీ పీఠ స్థాపన, క్షేత్రపాలక స్థాపన, మండప సంస్కారం, నేత్రోన్మీలనం, ప్రసాద సంస్కారం, శిల్పగృహం నుంచి విగ్రహానయనం, జలాధివాసం తదితర పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

రెండో రోజు ఆగస్టు 30న ఉదయం 7 గంటలకు ఆవాహిత స్థాపిత దేవతా పూజనం, మంత్ర వాహనం, ఆవాహిత దేవతా ఆవాహనం, ధాన్యాధివాసం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

మూడో రోజు ఆగస్టు 31న ఆవాహిత దేవతా పూజనం, మూలమంత్ర ఆహ్వానం, శయ్యాధివాసం, కూర్మశిలా పిండికా సంస్కారం, న్యాస యంత్ర స్థాపన, మూర్తి ప్రతిష్ఠ, ప్రతిష్ఠాంగ హోమం, మూర్తి పూజ, విసర్జనం, ఆశీర్వచనం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ ప్రతిష్ఠాపన మహోత్సవానికి పలువురు రాజకీయ ప్రముఖులు ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, జీఎంకే ట్రస్ట్ చైర్మన్ మహ్మద్ ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొననున్నారు. అదేవిధంగా తాండూరు బాలాజీ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్,మాజీ డీసీసీబీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి, మారేపల్లి పి.వెంకట్ రెడ్డి , గాజీపూర్ కె.గోపాల్ రెడ్డి, తాండూరు చెన్నకేశవ మెడికల్ ఏజెన్సీ అధినేతలు లగిశెట్టి ప్రభావతి-నాగిశెట్టి , గాజీపూర్ నాగయ్య గౌడ్ తదితరులు గౌరవ అతిథులుగా హాజరుకానున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవానికి గాజీపూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## .మధిర,మడుపల్లి మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ఎన్నికైన నూతన అధ్యక్షులు కార్యదర్శులకు ఘన సన్మానం.





**మధిర ఆగస్ట్ 26(సికె న్యూస్)** మధిర మండలంలో మధిర మహిళ మత్స్య పారిశ్రామిక మధిర సంఘానికి ఎన్నికైన నూతన అధ్యక్షులు కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం అధ్యక్షులు గద్దల శరమ్మా,రెడిపంగి మరియమ్మ మరియు మడుపల్లి మహిళా మత్స్య సహకార సంఘ అధ్యక్షులు కార్యదర్శులు మేడికొండ అన్నమ్మ, చింతల పద్మ లను మధిర మత్స్య సహకార సంఘ అధ్యక్షులు పులిపాటి సుబ్బారావు,మంగమ్మ దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మధిర సహకార సంఘం అధ్యక్షులు మధిర మృత్యు సహకార సంఘం సన్మాన కార్యక్రమం అధ్యక్షులు సెక్రెటరీ పిల్లి మూవీజీ, అనంతరం మధిర మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి సుబ్బారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండి తమకు ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చాలని సంఘంలో ఉన్న ప్రతి ఒక్క మహిళకు న్యాయం చేకూర్చే విధంగా అధ్యక్ష కార్యదర్శులు పనిచేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక మహిళా సంఘం నూతన కమిటీ సభ్యులు మరియు మధిర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, చేగుంట మాజీ బి జె పి మండల్ అధ్యక్షులు చింతల భూపాల్



**ఆగస్ట్ 26 (సీ కే న్యూస్) చేగుంట :**సిద్దిపేట జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా చేగుంట పట్టణనికి చెందిన బిజెపి పార్టీ మండల్ మాజీ అధ్యక్షులు చింతల భూపాల్ ని జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించారు, బిజెపి అధ్యక్షులు బైరీ శంకర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా చింతల భూపాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్దిపేట్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎంపీ మాధవ నేని రఘునందన్ రావు కి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ,పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతుగా కృషి చేస్తానని వారు అన్నారు.

## పొద్దుటూరు గ్రామంలో పల్లె ప్రగతి పారిశుద్ధ్యంపరిశుభ్రత కార్యక్రమం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో పల్లె ప్రగతి పారిశుద్ధ్యం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా వర్షాకాలం వర్షాల ప్రభావం వలన గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలకు పారిశుద్ధ్యం లోపం వలన అంటూ వ్యాధులురాకుండాఉండేందుకు అలాగే ప్రొద్దుటూరు గ్రామం అంతా పరిశుభ్రంగా ఉండాలని ఆకాంక్షతో ప్రొద్దుటూరు గ్రామంలో ఉన్న వీధులలో రోడ్ల వెంబటి గ్రామపంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ ను చల్లిస్తున్న దృశ్యం ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీమతి రజియా మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య వార్డు మెంబర్లు శ్రీ తుడుం రవి గారు శ్రీ గొర్రె ముచ్చు జాను గ్రామస్తులు శ్రీ పాపిన్ని రంగారావు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# రక్తదానంతో తలసేమియా బాధితులకు పునర్జన్మ





- మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత
- మిలాద్-ఉన్-నబీ సందర్భంగా తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం
- హజ్రత్ మహమ్మద్ సందేశంతో మానవత్వ సేవకు శ్రీకారం చుట్టిన ఐక్య సంఘం నేతలు ముజాహిద్-హుస్సేన్‌లు

**మధిర,ఆగస్టు 26(సికె న్యూస్) ప్రతినిధి.** మధిర మండల పరిధి లో ప్రాణాపాయంలో ఉన్న తలసేమియా చిన్నారులకు రక్తదానం ద్వారా పునర్జన్మ అందించడమే నిజమైన మానవత్వమని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ఉద్ఘాటించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని (మిలాద్-ఉన్-నబీ) పురస్కరించుకుని బుధవారం తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తలసేమియా బాధితుల ఉచిత రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఈ పవిత్రమైన పర్వదినాన ఇలాంటి ఉన్నతమైన సేవా కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని,ఆత్మీయ తృప్తిని ఇచ్చిందని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి ప్రేమ, దయ,కరుణ,సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని,ఆయన దివ్య సందేశం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. హజ్రత్ మహమ్మద్ జీవితం నుండి అందరూ స్ఫూర్తి పొందుతూ, పరస్పర సామరస్యంతో జీవిస్తూ దేశ పురోగతి కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రవక్త బోధించిన మానవతా విలువలను ఆచరణలో చూపిస్తూ, ఈ మిలాద్-ఉన్-నబీ పర్వదినాన ఐక్య సంఘం నాయకులు ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఈ ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న చిన్నపిల్లల ప్రాణాలను కాపాడాలనే ఉన్నతమైన లక్ష్యంతో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్‌లు ముందుకొచ్చి ఈ శిబిరాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ప్రాణాపాయంలో ఉన్న పిల్లల కోసం ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ముజాహిద్,హుస్సేన్‌లు కేవలం ఈ రక్తదాన శిబిరానికే పరిమితం కాకుండా,సమాజంలో ఎక్కడ ఆపద ఉన్నా అండగా నిలుస్తూ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను నిరంతరం కొనసాగించటం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా పరిధిలోని ముష్టికుంట,ఎర్రుపాలెం, దెందుకూరులతో పాటు పలు ప్రాంతాల్లో మసీదుల నిర్మాణాలు చేపడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను,శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని చైర్‌పర్సన్ గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా,మానవత్వమే పరమావధిగా వీరు అందిస్తున్న ఆదర్శవంతమైన సేవలకు తమ పరిపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పవిత్ర పర్వదినం అందరి జీవితాల్లో శాంతి, సంతోషం,సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షిస్తూ, నాయకులకు,రక్తదానంలో పాల్గొన్న దాతలందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## తిరుమలాపురంలో ఘనంగా వన మహోత్సవం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తిరుమలాపురం రోడ్డు నుండి నాగులవంచ రోడ్డు వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి ఇంటికి ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని, భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు ఉపసర్పంచ్ గోగుల నాగమణి గ్రామ సెక్రటరీ కొండపల్లి ఉమారాణి, గోగుల నరసింహారావు, మేటు మడిపల్లి రామకృష్ణ, ఉపాధి హామీ కూలీలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు, జరిమానా

- చింతకాని పోలీసుల దర్యాప్తు, ప్రాసిక్యూషన్‌కు సహకరించిన అధికారులకు పోలీస్ కమిషనర్ అభినందనలు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదుతో పాటు జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి ఫాస్ట్‌ట్రాక్ (పోక్సో) కోర్టు గౌరవ న్యాయమూర్తి డా. పుల్లభట్ల పోగడ కృష్ణ అర్జున్ మంగళవారం తీర్పు వెలువరించారు. ఈ విషయాన్ని వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 18.11.2022న చింతకాని మండలంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను ఎదురుగా నివాసం ఉంటున్న నిందితుడు మాయమాటలతో తన ఇంటికి తీసుకెళ్లి బెదిరించాడు. అనంతరం తన ఇద్దరు స్నేహితులతో కలిసి బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బాలికను బెదిరించారు.బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు చింతకాని పోలీస్‌స్టేషన్‌లో క్రైం నం.152/2023, ూజ చీశీ.87/2023గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఖూజ సెక్షన్లు 376, 324, 506 తీ/ష 34,ూూజుూ ూఖీ-2012 సెక్షన్ 5 తీ/ష 6 కింద కేసు నమోదు చేశారు. పోలీసులు సాక్ష్యాధారాలను సేకరించి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు.కేసులోని సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది. దీంతో ూ1 నుంచి ూ3 వరకు ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు విధించింది. అలాగే ూ1కు రూ.65,000, ూ2, ూ3లకు ఒక్కొక్కరికి రూ.60,000 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.నిందితుల వివరాలుూ1. పాలకుర్తి శ్రీవర్ధన్, 19 సంవత్సరాలు, చింతకాని మండలం.ూ2. సిమ్మసార్తి నాగరాజు, 20 సంవత్సరాలు, చింతకాని మండలం.ూ3. పాలకుర్తి వీరన్న ఏ అభి, 20 సంవత్సరాలు, తిరువూరు మండలం.ఈ కేసులో అప్పటి వైరా ఏసీపీ ఎం.ఏ. రహమాన్ దర్యాప్తు అధికారిగా వ్యవహరించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. శరత్ కుమార్ రెడ్డి న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదనలు వినిపించారు. చింతకాని ఎస్ఐ జి. నరేష్ దర్యాప్తులో సహకరించారు.కోర్టు డ్యూటీ ఆఫీసర్‌గా కె. శ్రీనివాసరావు, కోర్టు లైజన్ విధుల్లో ఎస్సై శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుళ్లు డి. నాగేశ్వరరావు, కె. శ్రీనివాస్, ఆర్. నాగేశ్వరావు, హోంగార్డులు ఎం.డి. అయూబ్, యు. చిట్టిబాబు విధులు నిర్వహించారు.కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్, కోర్టు లైజన్ విధుల్లో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సహకారంతో

**గ్రామపంచాయతీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా : సర్పంచ్ దేవరపల్లి శ్రీనివాసరావు**





**తల్లాడ ఆగస్ట్ 26 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):** మండలంలోని రంగం బంజర గ్రామపంచాయతీని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ సహకారంతోపంచాయతీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని ఏకగ్రీవ గ్రామపంచాయతీ సర్పంచ్ దేవరపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పల్లెలు బాగుంటేనే భవిష్యత్ తరాలు బాగుంటాయని ప్రణాళికతో ముందుకు పోతున్నారని, ఆమె సహకారంతో ఈ గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన అన్నారు. గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంతో ప్రాణాలికతో ముందుకు పోతున్నానని ప్రజలు అధికారులు సహకరించాలని ఆయన కోరారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పిలుపుమేరకు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా వాతావరణ కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటే కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పంచాయతీలో మొక్కల నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దోమల నివారణ కోసం చర్యలు, త్రాగునీటి సమస్య లేకుండా మౌలిక వసతుల కల్పన లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు వివరించారు. అభివృద్ధికి ప్రజల సహకరించి ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు పోతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## చిన్న మండవ టు తిమ్మినేనిపాలెం వెళ్లే రోడ్డు ఇ రువైపుల మొక్కలు నాటే కార్యక్రమం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధి చిన్నమండవ నుండి తిమ్మినేనిపాలెం పోయే తారు రోడ్ కి ఇరువైపులా వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పర్స రామచంద్ర రావు ఉప సర్పంచ్, మాధవి వార్డు సభ్యులు పర్సగాని వెంకట రాములు , ఉపాధిహామీ జాబ్ కార్డు పనివారు, గ్రామస్థులు, గ్రామపంచాయతి కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొనటం జరిగింది.

## సీతంపేట గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఆళ్ల మణి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు సీతంపేట గ్రామంలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని సీతంపేట గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి ప్రారంభిచారు

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాల రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,గ్రామ దీపిక,ఈజీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది



### ధరూర్ మండలం, ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలోని ఓబులోనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దంపతులకు శ్రీబండ్ల జ్యోతికృష్ణమోహన్ రెడ్డి లిహాజరయ్యారు.

ధరూర్ మండలం పరిధిలోని ఓబులోనిపల్లి గ్రామంలో కు మంజూరు కావడం జరిగినది.నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే దంపతులకు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే సతీమణి కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే దంపతులకు కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళ గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం గారికి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్, సర్పంచ్ శంకరమ్మ, మాజీ ఆలయం కమీటి డైరెక్టర్ రాధమ్మ రెడ్డి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మైలగడ్డ చంద్రశేఖర్ , ఉరుకుంద యుగేందర్ గౌడ్, నాగన్న ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి




- బీజేపీ ప్రభుత్వాల హయాంలోనే విమోచన దినోత్సవానికి అధికారిక గుర్తింపు
- ఓటు బ్యాంకు రాజకీయాలతో చరిత్రను వక్రీకరించొద్దు
- నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి విమోచన కమిటీ కన్వీనర్

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 26**
హైదరాబాద్, ఆగస్టు 26: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ విమోచన కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, సభ్యులు కప్పర ప్రసాద్, సందీప్ సాయి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దమనకాండకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం చరిత్రలో కీలక ఘట్టమన్నారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన రోజును తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.బీజేపీ అనేక పోరాటాలు 1998 నుంచి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ అనేక పోరాటాలు నిర్వహించిందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు. మాజీ గవర్నర్లు సీహెచ్ విద్యాసాగర్ రావు, బండారు దత్తాత్రేయ, ప్రస్తుత త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తదితరుల నాయకత్వంలో వివిధ దశల్లో ఉద్యమాలు జరిగాయని చెప్పారు.
విమోచన దినోత్సవం కోసం నిర్వహించిన ఆందోళనల్లో అనేక మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు లాఠీచార్జీలు, పోలీసుల దౌర్జన్యాలను ఎదుర్కొన్నారని, పలువురు కేసులు, శిక్షలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా కాకుండా జాతీయ సమైక్యత దినోత్సవంగా నిర్వహించడం ద్వారా చరిత్రను పక్కన పెట్టిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తూ విమోచన చరిత్రను విస్మరిస్తోందని ఆరోపించారు.
ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ విమోచన చరిత్రను వక్రీకరించవద్దని ఆయన అన్నారు. ఎంఐఎం ఒత్తిళ్లకు తలొగ్గి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకుండా ప్రభుత్వాలు వెనుకడుగు వేస్తున్నాయా? అని ప్రశ్నించారు. దారుస్సలాం ఆదేశాలు పాటిస్తారా? అంబేద్కర్ రాజ్యాంగాన్ని పాటిస్తారా? అని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నిలదీశారు.

# పలు వివాహా, శుభకర్యాలలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి

గద్వాల పి ఎ సి ఎస్ చైర్మన్ ఎం ఏ సుభాన్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని వెంకటనిపల్లి, వీరాపురం, మల్దకల్, మద్దెలబండ, బిజ్వారం, నర్సన్ దొడ్డి, గద్వాల పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలు, గృహప్రవేశాలకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి గారు
సాయి సాకేత్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీపీ రాజారెడ్డి, నాయకులు గంగాధర్ గౌడ్, పెద్దపల్లి అజయ్, నల్ల రెడ్డి, వెంకటన్న, నవీన్ కుమార్ రెడ్డి, నీలం నారాయణ, కృపాకర్ రెడ్డి, ప్రవీణ్, రాములు, గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల పట్టణంలోని వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

మాజీ మున్సిపల్ చైర్మను బి.యస్.కేశవ్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జరిగిన 5వ వార్డ్ వెంకటోంపల్లి మేకలవారి వివాహ వేడుకల్లో బి.యస్.కేశవ్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ... నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని కోరుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సంటెన్న,పులిపాటి వెంకటేష్, ,గువ్వల గోపాల్. మోహన్ యాదవ్.గార్లతో పాటు దీ=ూ నాయకులు చిత్తారి కిరణ్, కమ్మరిరాము.రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు

# మహమ్మద్ ప్రవక్త బోధించిన కరుణ,దయ,శాంతి, సోదరభావం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శనీయం

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- మిలాద్ ఉన్ నబీ పర్వదిన సందర్భంగా జెపి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు
- పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 26**
మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని ప్రసిద్ధ జహంగీర్ పీర్ దర్గాలో ముస్లిం మత పెద్దలతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చదర్ సమర్పించి ప్రత్యేక దువా చేశారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మరియు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు విల్లివిరియాలని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త బోధించిన కరుణ,ప్రేమ, శాంతి మార్గాలు సర్వమానవాళికి ఆదర్శనీయమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్ రాజు,రషీద్,నవాజ్,డీలర్ కుమార్,శివ చారి,అయూబ్ మైనారిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్ట్ మినిస్ట్రీస్ మరియు ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**సికే న్యూస్ ప్రతినిధి** హార్వెస్ట్ మినిస్ట్రీస్ మరియు ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా నెరడిగొండ మండలం, కుమారి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో కుమారి పరిసర గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు రక్త పరీక్షలు, బీపీ మరియు షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్స్-రే, దంత వైద్య పరీక్షలు, స్త్రీల ఆరోగ్య పరీక్షలు మరియు ఈసీజీ పరీక్షలు నిర్వహించారు.
అర్హులైన రోగులకు వైద్యుల సూచనల మేరకు ఉచితంగా కంటి అద్దాలు మందులు పంపిణీ చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు హార్వెస్ట్ మినిస్ట్రీస్ కోఆర్డినేటర్ శ్రీధర్ మాట్లాడుతూ మారుమూల, గ్రామీణ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడమే తమ డైరెక్టర్ శ్రీ. రాయపాటి కాలేబ్ గారి లక్ష్యమని తెలియజేశారు. ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ మెడికల్ ఇంచార్జ్ జయరాజ్, క్యాంపులో జరిగే పరీక్షల వివరాలు తెలియజేశారు. అనంతరం కుమారి గ్రామ సర్పంచ్ శ్రీమతి. అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, మాజీ జెడ్పీటీసి భీమిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాజు యాదవ్, వార్డు సభ్యులు మాట్లాడుతూ, ఇంత పెద్ద వైద్య శిబిరం తమ గ్రామంలో జరగడం ఇదే మొదటిసారని, ప్రజల ఆరోగ్యం కొరకు ఆలోచించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు హార్వెస్ట్ మినిస్ట్రీస్, హ్యాండ్ ఆఫ్ హోప్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, పాస్టర్ పిడుగు సునీల్, హార్వెస్ట్ మినిస్ట్రీస్, ఆశ్రయం మెడికల్ టీం ఇంచార్జ్ జయరాజు, వైద్యులు, వైద్య సిబ్బంది, డా. పీటర్ నాయక్, ప్రమోద్, నెహెమ్యా నర్సింగ్ రావు, క్రాంతి కుమార్, జకర్యా, రాజు, డా. రమణ తిమోతి, కరుణాకర్, హరీష్, వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# జహంగీర్ పీర్లుదర్గాలో మిలాద్-ఉన్-నబీ ప్రార్థనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్ నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 26**
కొత్తూర్ మండలం జె.పి. దర్గాలో మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్గా నుంచి నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి నడిచారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, దయ, సోదరభావం వంటి విలువలు సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో, పరస్పర గౌరవంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభ్రాతృత్వాన్ని తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ళ యాదగిరి, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రవీందర్ నాయక్, నాయకులు తస్లీమ్, రవి, యాదగిరి, పాపయ్య యాదవ్, గోపి నాయక్, రాఘవేందర్, రాము నాయక్, మోహన్, మల్లేష్, ముఖీద్, హనుమంతు, సోమ్లా నాయక్, లింగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, మానవత్వం.. మహమ్మద్ ప్రవక్త మార్గం..

- సర్వమత సమానత్వమే ప్రపంచాన్ని నడిపిస్తుంది
- మిలాద్ ఉన్ నబీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీ..

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 26:**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని ముస్లిం సోదరుల స్వేచ్ఛ ,సమానత్వం.. మహమ్మద్ ప్రవక్త చూపించిన మార్గాలని, ఆ మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాల్సిన అవసరం ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో ఇలాద్ ఉన్ నబీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ మతమైనా మంచితనాన్ని, మానవత్వాన్ని, ఐక్యతనే బోధిస్తుందని, అలాంటి బోధనల ద్వారా సమాజాన్ని శాంతి పదం వైపు నడిపించిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని కొనియాడారు. ప్రస్తుత తరుణంలో కొందరు స్వార్థపరులు మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి తరుణంలో మహనీయుల బోధనల ద్వారా పరస్పర ప్రేమతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సర్వమత సమానత్వమే నాటి నుంచి నేటిదాకా మన దేశాన్ని ముందుకు నడిపిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా ఆయన పండగ శు భాకాంక్షలు తెలియజేశారు.

**భారీగా ఊరేగింపు..**
ఇలాద్ ఉన్ నబీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో ముస్లింలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పవిత్ర ప్రార్థనల ద్వారా పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భారీ ఎత్తున జరిగిన ఈ ర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మున్సిపాలిటీ చైర్మన్ అగునూరు బసవేశ్వర్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు పాల్గొన్నారు..



# గాంధీనగర్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు గా నారపోగు నాగేంద్రబాబు మాదిగ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం గాంధీనగర్ గ్రామం ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షునిగా నారపోగు నాగేంద్ర మాదిగ ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర ఉపేందర్ మాదిగ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎస్సీ వర్గీకరణ ప్రదాత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా నూతన గ్రామ కమిటీనిలను ఎన్నుకోవడం జరుగుతుందని చిర్ర ఉపేందర్ మాదిగ తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడి సిరివెల్లి రవి మాదిగ, రవీంద్ర మాదిగ వేల్పుల హరికృష్ణ మాదిగ, దిలీప్ మాదిగ , పాల్గొన్నారు..

# బస్టాండ్లో కనీస సౌకర్యాలను, బాత్రూంలు,మంచినీటి వసతి ఏర్పాటు చేయాలి.

. జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** బస్టాండ్ ను ఆధునికరించటం సంతోషకరమైన విషయమని, దీనికి ఆర్టిసి వారిని సిపిఐ పార్టీ అభినందిస్తోందని,
కానీ బస్టాండ్ ని ఆధునీకరించిన తర్వాత కోదాడ వైపు వెళ్తున్న బస్సులను మాత్రమే బస్ స్టాండ్ లోకి తెప్పిస్తున్నారని,
అలాగా కాకుండా మిర్యాలగూడ వైపు వెళ్తున్న బస్సులను కూడా బస్టాండ్ లోకి రప్పించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆర్టీసీ అధికారులను కోరారు.
సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మిర్యాలగూడ వైపు వెళ్తున్న బస్సులను కూడా బస్టాండ్ లోకి రప్పించాలని అలాగే బస్టాండ్ లో కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా ధర్నా చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ వైపు వెళ్తున్న బస్సులు బస్టాండ్లోకి రాకపోవడం వలన బస్సు దిగిన వాళ్ళు,
మళ్ళీ బస్టాండ్ లోకి రావాలంటే ఇబ్బంది పడుతున్నారని బస్టాండ్ అన్నాక అన్ని వైపుల నుండి వెళ్లే బస్సులు బస్టాండ్ లోకి వచ్చి వెళ్లాల్సిన కనీస ధర్మం పాటించకుండా ఒకపక్క ఒకవైపు బస్సులు రావడం, మరోపక్క వెళ్లే బస్సులు రాకపోవడం వలన, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారులు గమనించి ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, రోడ్ మధ్యన ఉన్న డివైడర్ లో అడ్డుగా పెట్టిన భారీకేడ్లు తొలగించి, కోదాడ వైపు వెళ్లే బస్సులను కూడా బస్టాండ్లకు రప్పించాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు.
అలాగే బస్టాండ్ లో కనీసం మౌలిక వసతులు లేకపోవడం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని,
ముఖ్యంగా మహిళ ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని బస్టాండ్ లో బాత్రూంలు లేవని మంచినీటి వసతి లేదని తక్షణమే బాత్రూంలను, మంచి నీటి వసతిని కల్పించాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజన్ రెడ్డి, పోకల ఆంజనేయులు, పంగ సైదులు, ప్రతాని సైదులు, బొందయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడు వారాల్లో దావాజీ గూడెం రహదారి పూర్తి చేయాలి.

- అధికారులను ఆదేశించిన విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ.



**గన్నవరం, సికె న్యూస్ ప్రతినిధి** పుట్టగుంట ప్రధాన రహదారి నిర్మాణాన్ని మరో మూడు వారాల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. దావాజీగూడెం రహదారి పనుల పురోగతి పై గన్నవరం కార్యాలయంలో ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లను అత్యవసరంగా పక్కకు మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తారు ధరలు భారీగా పెరగడంతో రహదారి అంచనా వ్యయం పెరిగిందని, సవరించిన అంచనాలకు పరిపాలనా ఆమోదం పొందే ప్రక్రియ కారణంగానే పనులు ఆలస్యమైనట్లు ఎమ్మెల్యేకు వివరించారు. అయితే ఆ కారణాలు ఇక పై పనులకు అడ్డంకి కాకూడదని, మూడు వారాల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు రహదారిని అందుబాటు లోకి తీసుకురావాలని యార్లగడ్డ ఆదేశించారు. ఈ రహదారి పూర్తయితే ఉంగుటూరు మండలం లోని పలు గ్రామాలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని ఆయన తెలిపారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు.ు

## మదర్ థెరీసా సేవలు మరువలేనివి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్.



**విశాఖపట్నం, సికె న్యూస్ ప్రతినిధి** మదర్ థెరీసా 116 వ జయంతి సందర్భంగా జ్ఞానాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక జనసేన పార్టీ అధ్యక్షులు ఆంటోనీ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మదర్ తెరిసా చేసిన సేవలు చిరస్మరణీయమని, పేదలు, నిరుపేదలు, అనాథలు, ఆపన్నులకు ఆమె అందించిన సేవలు మానవతకు గొప్ప ఆదర్శమని అన్నారు. ఆమె చూపిన సేవా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు.

సమాజంలో మానవత్వం, సేవాభావం, కరుణ వంటి విలువలను మరింతగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంటోనీ శేఖర్ టీం సభ్యులు, వీర మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర రావు.





**సింహాచలం, సికె న్యూస్ ప్రతినిధి** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర రావు బుధవారం సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రాన్ని సందర్శించి స్వామి ని దర్శించుకున్నారు.

ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి కి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, సిబ్బంది నాదస్వరం, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం న్యాయమూర్తి ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, ఆలయ గర్భాలయంలో వరాహ లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ వేద పండితులు జస్టిస్ తర్లాడ రాజశేఖర రావుకు వేదాశీర్వచనం అందజేశారు.

ఈ సందర్భంగా దేవస్థానం ఈవో జల్లేపల్లి వెంకట్రావు న్యాయమూర్తి కి శేషవస్త్రం కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదాలను అందజేసి, స్వామివారి దివ్య చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు ఇవ్వలేని మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

### పోతిరెడ్డి పాడుకు నీళ్లు తీసుకెళ్తుంటే మౌనం వహించిన ఉత్తం

### మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం స్వప్న వెంకట్ రెడ్డి

**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**

శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జునసాగర్ కు నీటి విడుదల కాకపోవడానికి కారణం ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడుకు నీళు తరలిస్తున్న ప్రభుత్వం మౌనంగా ఉండడమే కారణమని అందుకు రైతులకు నీళ్లు ఇవ్వలేని ఆ శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి. హుజూర్నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. వెంటనే సాగర్ నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలని నేరేడుచర్ల పట్టణంలో పార్టీ శ్రేణులు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా కడియం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యాంలో నీళ్లు ఉన్నప్పటికీ ఆయకట్టు ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుండా సొంత జిల్లాకు అన్యాయం చేస్తూ నాడు. గత జూన్ నెలలో విడుదల చేసిన సాగర్ నీటిని మొత్తాన్ని ఖమ్మం జిల్లాకు పంపించిన ఘనత ఉత్తంకుమార్ రెడ్డి దేనని విమర్శించారు ఒకవైపు నాగార్జునసాగర్ కు గండి కొట్టే విధంగా పైన పోతిరెడ్డిపాడు నుండి ఆంధ్ర రాష్ట్రానికి పది టీఎంసీల నీటిని తీసుకెళ్తుంటే ప్రభుత్వం నిమ్మకు నేనెత్తినట్టు వ్యవహరిస్తుందని అన్నారు. నాగార్జునసాగర్ శ్రీశైలం డ్యామ్ లో తెలంగాణకు ఉన్న హక్కులను కె.ఆర్.ఎం.బికి అప్పజెప్పి తెలంగాణ రైతంగానికి నల్లగొండ, సూర్యాపేట ప్రజా నికానికి తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఒకవైపు నీళ్లు లేక వర్షా బావ పరిస్థితులు ప్రభావంతో రైతులు గగ్గోలు పెడుతుంటే యాగాల పేరుతో కాలక్షేపం చేస్తూ రైతులను మభ్యపెడుతున్నాడు అని ఆయన విమర్శించారు. ఎస్ఎల్బీసీ పనులను పూర్తి చేస్తామని చెప్పి కమిషన్ల కోసం పనులు ప్రారంభించినప్పటికీ సరైన పరిజ్ఞానం లేకపోవడం వల్ల ఎనిమిది మంది కార్మికులు చనిపోయారని వారి మృతదేహాలను కూడా బయటకు తీసుకురాలేని పరిస్థితి ఏర్పడిందని అంజిరెడ్డి అన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులకు మరమ్మతులు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ ఇన్ని రోజులు మరామ్మతులు చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డెడ్ స్టోరేజ్ లో కూడా తెలంగాణ రైతాంగానికి నీళ్లు ఇచ్చి నీటి ఎద్దడి లేకుండా చూడగలిగిన ఘనత కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి అని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల మాజీబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్ మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శబ్బిరెడ్డి వెంకటరమణారెడ్డి మా శెట్టి శ్రీహరి బోద సైదిరెడ్డి బచ్చలకూరి శీను పోలేపల్లి ఆనంద్ బాబు హేమ్లా నాయక్ సందీప్ నాయక్ పెండెం ధనయ్య గౌడ్ మన్సూర్ అలీ ప్రధాని సైదులు పిడమర్తి అంజి రామ్ సైదులు మండల కమిటీ, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు బి ఆర్ఎస్ కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేశారు.




# నూతన గృహ ప్రవేశములో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 26:** షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని గాంధీనగర్ కాలనీలోని మధు,కొత్తూరులో కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో కిషన్ నాయక్ రాము నాయక్,అయ్యప్ప టెంపుల్ వద్ద క్రిష్ణ,తదితరుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతన గృహప్రవేశ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ బీఎస్ సుధీర్,మాజీ కౌన్సిలర్లు జె.శ్రీను గౌడ్,మాదారం నర్సిమ గౌడ్,సోమ్లా నాయక్,మాజీ ఎంపిటిసిలు కాట్న రవీందర్,మాదారం క్రిష్ణ గౌడ్,అంతిరెడ్డి గూడ సర్పంచ్ యాదగిరి,ఉపసర్పంచ్ మల్లేష్,నాయకులు సురేష్ గౌడ్,శివచారి,తుప్పుడు క్రిష్ణ,అవినాష్,చందు,విష్ణు,జనార్ధన్ రెడ్డి,సంజీవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నేను లోకల్... పక్కా మాస్

- వైసీపీ నాయకులకు మంత్రి సవిత స్ట్రాంగ్ వార్నింగ్
- 5 ఏళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా డీఎస్సీ నిర్వహించారా..?
- ఒక్క రోడ్డయినా వేశారా..?
- అభివృద్ధిపైన చర్చకు రెడీ
- ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేసుకోండి...
- ఒకర్ని ఇబ్బంది పెట్టే నైజం మాది కాదు
- నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదు
- ఏటా డీఎస్సీలు నిర్వహించబోతున్నాం
- పుట్టింది పెనుకొండలో ... పెరిగింది అక్కడే... పోయేది అక్కడే
- నేనేంటో పెనుకొండ వాసులకు తెలుసు
- ఎన్నికల హామీలు నిలబెట్టుకుంటున్నాను : మంత్రి సవిత
- గోరంట్ల మండలంలో రూ.250 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**గోరంట్ల, సికె న్యూస్ ప్రతినిధి** :తనను గెలిపించిన పెనుకొండ నియోజక వర్గ వాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటు న్నానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చినతరవాతే గ్రామాల్లో అడుగుపెడుతున్నానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అభివృద్ధి కేరాఫ్ అడ్రాస్ కూటమి ప్రభుత్వమని స్పష్టంచేశారు. అక్టోబర్ నుంచి నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. త్వరలో ఇళ్ల స్థలాలు కూడా అందజేయబోతున్నామని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించి, గొడ్డలి పార్టీకి గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల మేర రూ. 2.50 కోట్ల చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, గత ఎన్నికల్లో గోరంట్ల మండల వాసులు తనను అఖండ మెజార్టీ ఇచ్చారన్నారు. గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామానికి వస్తానని ఆనాడే చెప్పానని, ఇపుడు మాట నిలబెట్టుకున్నానని అన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు.



అన్ని గ్రామాల్లోనూ రహదారులు, సీసీ డ్రైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామన్నారు. ఇళ్ల స్థలాలు కూడా కేటాయించనున్నామని మంత్రి సవిత తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి నాయకులు నాగే నాయక్ నరేష్ సోమశేఖర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి బిజెపి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోతా..**

'నాది పెనుకొండే... ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోయేది... నా గురించి పెనుకొండ నియోజక వర్గ వాసులందరికీ తెలుసు. నా ఇంటికొస్తే శత్రువుకైనా కాఫీ సాగునంపుతా... ఇదీ నా నైజం... నా కార్యకర్తలపై, బంధువులపై తప్పుడు కేసులు పెట్టడం నాకు చేతకాదు' అని మంత్రి సవిత అన్నారు. తమ నాయకుడు రప్పా రప్పా నరకమని, కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదని న్నారు. తమకు సభ్యత, సంస్కారం నేర్పారని, వైసీపీ నాయకులకు దమ్ముంటే అభివృద్ధిపైనా చర్చకు రావాలని, పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా, గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా, కల్యాణదుర్గమైనా, ధర్మవరమైనా, పులివెందులైనా, ఎక్కడైనా ప్లేస్, టైమ్ వారే డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదని, తాము పక్కా మాస్ అని, తమ నోళ్లకు కంట్రోల్ కూడా ఉండదు అని వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరించారు.

**'స్థానికం'లో కూటమికే పట్టంకట్టండి...**

గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండళ్లలోనే చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. గోరంట్ల మండలానికి సంబంధించి పలు ఎన్నికల హామీలు నెరవేర్చామని, మిగిలిన హామీలను స్థానిక ఎన్నికలు ముగియగానే చేపడతామని మాటిచ్చారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రాస్ కూటమి అయితే, విధ్వంసానికి మారు పేరు వైసీపీ అని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని గోరంట్ల మండల వాసులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు.